ప్రజాశక్తి

శనివారం 13 మే 2023   8 పేజీలు

గుంటూరు   పల్నాడు

రారెత్తిస్తున్న ఎండలు

- భారీగా పెరిగిన ఉష్ణోగ్రతలు
- నేడు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వడగాల్పులు
- వర్షాలు తగ్గి ఉక్కపోతతో అల్లాడుతున్న జనం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

జనసంచారం లేని ఇన్నర్ రింగ్ రోడ్డు

గుంటూరు, పల్నాడు జిల్లాలో మళ్లీ వేసవి తీవ్రత పెరిగింది. ఏప్రిల్ 29 నుంచి మే 10వ తేదీ వరకు వర్షాలతో చల్లబడిన వాతావరణం మారిపోయి మళ్లీ వేడిగాలులు పెరుగుతున్నాయి. ఈనెల మొదటి వారంలో వేసవి ప్రభావం కన్పించకుండా చలికాలంలో ఉండే వాతావరణంతో ప్రజలు సేదతీరారు. క్రమంగా వర్షాల ప్రభావం తగ్గడం, తుపాను ప్రభావం తొలగిపోవడంతో వేడిగాలులు మళ్లీ తీవ్రమయ్యాయి. శుక్రవారం పలు ప్రాంతాల్లో వేడిగాలులు వీచాయి. ఉక్కపోత పెరిగింది. వేసవి తీవ్రతతో మళ్లీ విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది.

ఉష్ణోగ్రతలు పెరగడంతో గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. అదనపులోడ్ రిలీఫ్ పేరుతో రాత్రివేళ గ్రామాల్లో కొద్దిసేపు విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. శనివారం వేడిగాలులు మరింత పెరగనున్నాయి. గుంటూరు జిల్లా మంగళగిరి, పెదకాకాని, తాడేపల్లి, తాడికొండ, తుళ్లూరు మండలంలో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని, మిగతా 12 మండలాల్లో వేడిగాలులు ఉంటాయని వాతావరణశాఖ తెలిపింది. పల్నాడు జిల్లాలో 24 మండలాల్లో శనివారం వడగాల్పులు ఉధృతంగా ఉంటాయని, మరో నాలుగు మండలాల్లో సాధారణంగా ఉంటాయని వాతావరణ శాఖ శుక్రవారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. శుక్రవారం పొన్నూరులో అత్యధికంగా 42.7, మాచర్లలో 42.6, తాడికొండ 41.0, గుంటూరు 39.7 ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. మాచర్ల, గురజాల నియోజకవర్గాలల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

శని,ఆదివారాల్లోనూ ఇదే ▸ 2లో

ధర్నా చేస్తున్న బాధితులు

నిర్వాసితుల నివాసాల వద్ద కాషాయ జెండాలు

- వేధింపులు ఏమిటని ఎస్సీ, ఎస్టీల ధర్నా
- పోలీసులు, రెవెన్యూ అధికారుల హామీతో విరమణ
- ఆందోళనకు సిపిఎం మద్దతు

ప్రజాశక్తి-దాచేపల్లి

ప్రాజెక్టు కోసం భూములు వదులుకున్న తమకు ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లోకి వెళ్లకుండా బిజెపి మూకలు అడ్డుకుంటున్నాయని ఎస్సీ, ఎస్టీలు ఆవేదనకు గురయ్యారు. తమ స్థలాల్లోకి వచ్చి గుడి పేరుతో కాషాయ జెండాలు పాతిన బిజెపికి చెందిన వారు తమతో వాగ్వాదం పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. బిజెపి తీరును తప్పుబడుతూ వారిని అరెస్టు చేయాలనే డిమాండ్‌తో దాచేపల్లి పోలీస్‌స్టేషన్, తహాశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ▸ 2లో

రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న సిహెచ్ బాబూరావు

ఇటీవల అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు కోరారు. శుక్రవారం బ్రాడీపేటలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎస్ఎస్.చెంగయ్య అధ్యక్షతన జిల్లా కమిటీ విస్తృత సమావేశం జరిగింది. బాబూరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్య జీవితావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెరిగిపోయాయని, ప్రజల ఆదాయాలు పెరగలేదని ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని, విభజన చట్టంలోని హామీల అమలు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయింపు లేదని అన్నారు. విశాఖ రైల్వేజోన్, కడప ఉక్కు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయింపు లేదన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా వున్న ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ▸ 2లో

జిఓ 1 రద్దుపై యుటిఎఫ్ హర్షం

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం జనవరిలో తీసుకొచ్చిన జిఓ 1ని రాష్ట్ర హైకోర్టు రద్దు చేయటంపై యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సంఘ సమాశంలో ఆయన మాట్లాడుతూ జిఓ 1 ▸ 2లో

ఒకరోజు ముందే వాట్సప్‌లోకి ప్రశ్నాపత్రం

- మెయిల్ ద్వారా మరో ప్రశ్నాపత్రం పంపి పరీక్ష నిర్వహణ
- బిఇడి పరీక్షల నిర్వహణలో వర్సిటీ వైఫల్యం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

బిఇడి పరీక్షల నిర్వహణలో మరోసారి నాగార్జున యూనివర్సిటీ తన వైఫల్యాన్ని చాటుకుంది. బిఇడి నాలుగో సెమిస్టర్ పరీక్షలను ప్రయోగ పరీక్షలను నిర్వహించకుండానే మార్కులు వేయించారని వివాదం సద్దుమణగకముందే థియరీ పరీక్ష ప్రశ్నాపత్రం లీకైంది. మే ▸ 2లో

నెక్కల్లులో జంగిల్ క్లియరెన్స్‌ను అడ్డుకున్న రైతులు

రాజధాని అమరావతిలో ఉద్రిక్తత

- జంగిల్ క్లియరెన్స్ పనులను అడ్డుకున్న రైతులు
- పెట్రోల్ డబ్బాలతో పొక్లెయినర్ల కింద పడుకుని నిరసన
- తుళ్లూరులో ప్రదర్శన, సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద ధర్నా

వార్త మెయిన్‌లో

వ్యసనాల కోసం వరుస హత్యలు

- జైలుకెళ్లి వచ్చినా పదేపదే నేరాలు
- నిందితుణ్ణి అరెస్టు చేసిన పోలీసులు

ప్రజాశక్తి-నరసరావుపేట

పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లోని ఈనె 5వ తేదీ రాత్రి అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి ఘటన, అదే తరహాలో ఈ నెల 9న రాత్రి జరిగిన మరో రెండు ▸ 2లో

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, వెనక ముసుగులో నిందితుడు

రూ.2.30 అనధికార విత్తనాలు సీజ్

ప్రజాశక్తి - వినుకొండ

నియోజకవర్గ కేంద్రమైన వినుకొండ పట్టణంతోపాటు మండలంలోని పలు విత్తన దుకాణాల్లో అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. రికార్డుల్లో నమోదు చేయకుండా విక్రయానికి సిద్ధంగా ఉంచిన వివిధ కంపెనీల విత్తనాలను గుర్తించి రూ.2.30 లక్షల విత్తనాలను సీజ్ చేసినట్లు ఎడిఎ సి.హెచ్ రవికుమార్ తెలిపారు. అధిక ధరలకు విత్తనాలు అమ్మితే షాపుల లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. తనిఖీల్లో ఏవో కే.అంజిరెడ్డి, సుజాత, అరుణకుమారి, వెంకట్రావు పాల్గొన్నారు.

జెడ్‌పి పాఠశాలను సందర్శించిన ప్రవీణ్‌ప్రకాష్

ప్రజాశక్తి-చేబ్రోలు

జగనన్న విద్యా కానుక కిట్ల మండల స్టోరేజ్ కేంద్రంగా నారాకోడూరులోని జెడ్‌పి పాఠశాల ఎంపికైన నేపథ్యంలో పాఠశాలను విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ శుక్రవారం సందర్శించారు. కిట్ల భద్రత కోసం గదుల లభ్యత, భద్రత ఏర్పాట్ల గురించి వివరాలు అడిగారు. అనంతరం పాఠశాల విద్యార్థులు రక్తహీనతపై వివరాలు అడిగి పలు సూచనలు చేశారు. మండలానికి జగనన్న విద్యా కానుకలో భాగంగా 23 శాతం పుస్తకాలు వచ్చాయని, మిగిలిన 77 శాతం త్వరలోనే వస్తాయనిఎంఇఒ జె.సుబ్బారావు తెలిపారు.

చలో బాపట్ల కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-మంగళగిరి

రాష్ట్రంలో ఉన్న దళిత ప్రజలారా మే 14న బాపట్లలో జరిగే దళితుల ఆత్మీయ కలయిక బహిరంగ సభ 'హలో దళిత- చలో బాపట్ల' కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని నాయకులు కోరారు. మంగళగిరి పట్టణంలోని కొత్త బస్టాండ్ వెనుక గల ఎస్సీ,ఎస్టీ రైట్స్ అండ్ యాక్ట్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. బాపట్ల జిల్లా దళిత వాయిస్ అంటరానితనం నిర్మూలన పోరాట సమితి పవర్ కమిటీ వారు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దళితులకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు ఈ భారీ బహిరంగ సభ నిర్వహిస్తునట్లు చెప్పారు. ఎస్సీ,ఎస్టీ రైట్స్ అండ్ యాక్ట్ రాష్ట్ర కార్యదర్శి కారుమంచి రామారావు ఆధ్వర్యంలో 14న మంగళగిరి ప్రాంతం నుంచి అనేకమంది తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో ఎపి ఎస్‌డిసిఎల్ రిటైర్డ్ ఉద్యోగి విజయ్‌బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు సాంబ, బిసి నాయకులు అరవింద్, పాస్టర్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

'ది కేరళ స్టోరీ'ను నిషేధించాలి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

'ది కేరళ స్టోరీ' సినిమాను నిషేధించాలని పొన్నూరు అఖిలపక్ష కమిటీ ,ప్రజాసంఘాలు డిమాండు చేశాయి. ఇప్పటికే ఆ చిత్రంపై తమిళనాడు,పశ్చిమ బెంగాల్,కేరళ రాష్ట్రాల్లో నిషేధం ఉందని, మన ఆంధ్రప్రదేశ్లో కూడా ఆ చిత్రాన్ని నిషేధించాలని కోరారు. ఈ చిత్రం పూర్తి అవాస్తవం అని పొన్నూరు అఖిలపక్షం, ప్రజా సంఘాల తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ది కేరళ స్టోరీస్ సినిమా తీసిన దర్శక, నిర్మాతలకు ఇటీవలే గుజరాత్ కు సంబంధించి జాతీయ నేర గణాంకాల సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం గుజరాత్ లో కనబడకుండా పోయిన 42 వేల మంది యువతులపై సినిమా తీసే దమ్ము ధైర్యం ఉందా అని సూటిగా ప్రశ్నించారు, రాష్ట్రంలో ఎక్కడ కూడా ప్రదర్శించకూడదు అని డిమాండ్ చేస్తూ దీనిపైన ప్రభుత్వం కూడా తన అభిప్రాయాన్ని తెలపాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు.

జిఒ 1 రద్దుపై యుటిఎఫ్ హర్షం

(మొదటి పేజీ తరువాయి)

పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే విధంగా ఉందని కోర్టు ప్రకటించటం ప్రజాస్వామ్య విజయ మన్నారు. అదే విధంగా సభలు, ప్రదర్శ నలు జరుపు కోవటం, నిరసన తెలపటం లాంటి హక్కులను ప్రభుత్వాలు గుర్తిం చాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇప్పట ికైనా ప్రభుత్వ నిర్బంధ విధానాలు విడ నాడి, చర్చల ద్వారా సమస్యలు పరిష్కరిం చాలని కోరారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, కార్యదర్శులు ఎం.గోవిందు, జి.వెంకటేశ్వరరావు, ఎం. గురుబ్రహ్మం పాల్గొన్నారు. జిఒ 1 రద్దుపై సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి:

జీవో 1ని హైకోర్టు కొట్టి వేయటం ద్వారా రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మనుగడ కల సాకారమైందని టిడిపి నాయకులు వ్యాఖ్యానించారు. ఈ మేరకు స్థానిక ఎన్‌టిఆర్ భవన్ వద్ద బాణసంచా కాల్చ డంతో పాటు జీవో కాపీలను దహనం చేశారు. నాయకులు సయ్యద్ పెద కరి ముల్లా, పి.వెంకట కోటయ్య, మస్తాన్‌వలి, ఎ.నాగేశ్వరరావు, పి.పెద్దిరాజు, ఎన్.పాపారావు, వెంకటరాఘవ, రామమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో జీవో ప్రతులను దహనం చేస్తున్న టిడిపి శ్రేణులు

నిర్వాసితుల నివాసాల వద్ద కాషాయ జెండాలు

(మొదటి పేజీ తరువాయి)

వారు మాట్లాడుతూ పులిచింతల ప్రాజెక్టు నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు, కమ్యూనిటీ హాలుకు దాచేపల్లి సమీపంలోని ఏలియంపేట కాలనీలో భూమి కేటాయించారని, అయితే దేవాలయ భూములంటూ ఆ ముసుగులో బిజెపికి చెందిన వారు కొద్దిరోజులుగా వివాదాలు రేపుతున్నారని చెప్పారు. శుక్రవారం ఉదయం స్థలాల్లోకి సైతం వారు వచ్చి కాషాయ జెండాలు పాతారని, ప్రశ్నించిన తమపై వాగ్వాదం పెట్టుకుంటున్నారని అన్నారు. సొంత ప్రాంతంలోని ఇళ్లను కోల్పోయిన తాము నిర్వాసితులకు ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లో ఉంటుంటే బిజెపి నాయకులు మతం పేరుతో వేధిస్తున్నారని వాపోయారు. ఇదిలా ఉండగా బిజెపి నాయకులు సైతం తహశీల్దార్ కార్యాలయం వద్దకు వస్తుండడంతో వారిని పోలీసులు నిలువరించారు. అనంతరం ధర్నా చేస్తున్న వారితో చర్చించారు. కాలనీలోకి ఎవర్నీ రానివ్వకుండా వారంపాటు పికెట్ నిర్వహిస్తామని, సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడతామని హామీనిచ్చారు. అనంతరం తహశీల్దార్‌తో బాధితులు గంటన్నరపాటు చర్చించారు. తమ నివాస ప్రాంతాల్లోకి ఎవరో వచ్చి తమను ఇబ్బంది పెడుతుంటే రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోరని నిలదీశారు. తహశీల్దార్ మాట్లాడుతూ భూమిని మంగళవారంలోపు రీసర్వే చేయించి హద్దులు నిర్దేశిస్తామని హామీనిచ్చారు. ఈ హామీమేరకు చర్యలు తీసుకోకుంటే మళ్లీ ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని, తమ భూముల రక్షణకు ఎంతైనా పోరాడతామని బాధితులు హెచ్చరించారు. బాధితుల ఆందోళనకు మద్దతు తెలిపిన సిపిఎం నాయకులు ఆంజనేయరాజు మాట్లాడుతూ 12 ఏళ్ల కిందట ఆ స్థలాలను ఎస్సీ, ఎస్టీలకు కేటాయించారని, ఆ స్థలాల్లోకి బాధితులు వెళ్లకుండా మతోన్మాద బిజెపి కార్యకర్తలు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. బాధితులకు శ్మశాన స్థలమూ తొలుత కేటాయించలేదని, ఇటీవలే కేటాయించారని చెప్పారు.

అనేక సమస్యలను ఎదుర్కొని జీవనం సాగిస్తున్న వారిని మరిన్ని ఇబ్బందులకు గురి చేసేలా బిజెపి వ్యవహరిస్తోందని, మత రాజకీయాలు రేపాలని చూస్తోందని విమర్శించారు. ఆ పార్టీ కుట్రలను సాగనివ్వబోమని, బిజెపి కుయుక్తులను అందరూ తిప్పికొట్టాలని కోరారు. ఆందోళనకు ఎంఆర్‌పిఎస్ నాయకులు సత్యానంద్ మద్దతు తెలిపారు.

రారెత్తిస్తున్న ఎండలు

(మొదటి పేజీ తరువాయి)

రీతిలో పల్నాడు ప్రాంతంలో 40 డిగ్రీల పైన గరిష్టంగా 43డిగ్రీల వరకు నమోదు కావచ్చునని వాతావరణ శాఖ అంచనావేసింది. వడగాల్పులు మరికొన్ని రోజులు కొనసాగుతాయని పల్నాడులో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చునని అంచనా వేశారు. ప్రస్తుతం వర్షం పడితేనే ప్రస్తుతం వేడిగాలులు తగ్గుతున్నాయి. వర్షం పడకపోతే రాత్రి 10 గంటల వరకు వేడిగాలుల ప్రభావం కన్పిస్తుంది. ప్రజలు ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ తెలియజేసింది. వేసవి తీవ్రతతో గుంటూరు, పల్నాడు జిల్లాలో ఉపాధి హామీ కార్మికులు అల్లాడిపోతున్నారు. ఉక్కపోతతో పనుల్లో ఉన్న కార్మికులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. ఎండ తీవ్రతతో చిరు వ్యాపారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రోడ్డుపక్కన వ్యాపారాలు చేసే చిరు వ్యాపారులు కూడా ఎండ తీవ్రతకు అల్లాడుతున్నారు. ఈనెల 10వ తేదీ వరకు ఎండలు తక్కువగా ఉండటం వల్ల శీతలపానియాల వ్యాపారం చాలా తక్కువగా జరగ్గా గతరెండు రోజులుగా ఎండల తీవ్రత పెరగడంతో మళ్లీ ఈ వ్యాపారం పుంజుకుంది.

రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం బాటలోనే పయనిస్తోందని, విద్యుత్ సంస్కరణల చట్టంలో భాగంగానే వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే ప్రయత్నం చేస్తున్నారుని, చెత్తపన్ను వసూళ్లు, ఆస్తి పన్ను పెంపు కేంద్రం విధానాలలో భాగమని వివరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల్లో ఇళ్ళ స్థలాలు లేని పేదలకు అదే గ్రామంలో స్థలాలివ్వాలని కోరారు. అకాల వర్షాల వల్ల మిర్చి, ప్రత్తి, పసుపు, శనగ పంటలు దెబ్బతిన్నాయని వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారమివ్వాలని కోరారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలని, దీని కోసం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీలలో ఇళ్ళ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని, పసుపు పంటను ప్రభుత్వం ప్రకటించిన క్వింటాళ్ రూ.6850కు కొనగోలు చేయాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనగోలు చేయాలని కోరారు. జిల్లాలో ప్రభుత్వ భూముల్లో ఇళ్లేసుకుని నివాసముంటున్న పేదలకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి, ఇ.అప్పారావు, కె.నళినికాంత్, ఎన్.భావన్నారాయణ, ఎం.రవి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

వ్యసనాల కోసం వరుస హత్యలు

(మొదటి పేజీ తరువాయి)

హత్యల్లో నిందితుడైన తన్నీరు అంకమ్మరావు ఒన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు వివరాలను స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి శుక్రవారం వెల్లడించారు. నిందితుడు అంకమ్మరావు చిన్నప్పటి నుండే వ్యసనాలకు బానిసై డబ్బు కోసం దొంగతనాలు చేసేవాడని, అడ్డొచ్చిన వారిని హతమార్చేవాడని చెప్పారు. అనేక కేసుల్లో జైలుకూ వెళ్లి వచ్చాడని, అయినా నేరాలు చేస్తూనే ఉన్నాడని అన్నారు. గతేడాది ఓ కేసులో జైలుకెళ్లగా ఆ కేసును కొట్టేయడంతో నెల కిందటే విడుదలయ్యాడని చెప్పారు. ఈ క్రమంలో ఈనెల 5న రాత్రి రోడ్ల వెంట ప్లాస్టిక్ వస్తువులు ఏరుకునే మహిళ మార్కెట్ సెంటర్, సాంబశివ ఫర్నిచర్ షాప్ వద్ద నిద్రిస్తుండగా ఆమెను రాయితో కొట్టి చంపి రూ.400 తీసుకున్నాడని, చెప్పారు. 9న రాత్రి రైల్వే స్టేషన్ రోడ్డు, పాత ఏంజెల్ టాకీస్ ప్రక్క రోడ్డులోని శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద నిద్రిస్తున్న వ్యక్తినీ అదేవిధంగా చంపి రూ.60, అదే రోడ్డులోని విజయదుర్గ కన్సల్టెన్సీ షాప్ ముందు నిద్రిస్తువున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన కరివేదుల సంపత్‌రెడ్డిని చంపి రూ.120 తీసుకెళ్లాడని వివరించారు. ఈ ఘటనల నేపథ్యంలో రోడ్లపైన షాపుల ముందు నిద్రపోయే వారిని గుర్తించి, వారందరికీ గుంటూరులోని ప్రభుత్వం వారు కేటాయించిన ఆర్ఫనేజ్ స్థలానికి పంపుతామని చెప్పారు. సిసి కెమెరాలు విస్తృతంగా ఏర్పాటు చేసి వాటి పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని, రాత్రి గస్తీని మరింత పటిష్టం చేస్తామని చెప్పారు. కేసులో ప్రతిభ చూపిన వన్‌టౌన్ సిఐ అశోక్‌కుమార్, టూటౌన్ సిఐ వీరేంద్రబాబు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

ఒకరోజు ముందే వాట్సప్‌లోకి ప్రశ్నాపత్రం

(మొదటి పేజీ తరువాయి)

9 నుండి వర్సిటీ పరిధిలో బిఇడి కళాశాలలో 4వ సెమిస్టర్ థియరీ పరీక్షలు జరుగుతున్నాయి. 173 కళాశాలల్లో 17 వేల మంది ఈ పరీక్షకు హాజరవుతున్నారు. 67 కేంద్రాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షల్లో ప్రకాశం జిల్లాలో మే 12న జరగాల్సిన పర్యావరణ విద్యా పరిరక్షణ పేపర్ 11వ తేదీనే లీకై వాట్సప్‌లలో దర్శనమిచ్చింది. అది వర్సిటీ అధికారులకూ చేరడంతో అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. మరో ప్రశ్నపత్రాన్ని సదరు సెంటర్‌కు మెయిల్ ద్వారా పంపి వాటిని ప్రింట్‌లు తీసి పరీక్ష నిర్వహించారు. కొన్నిచోట్ల 9 గంటలకు, మరికొన్నిచోట్ల 9.30 గంటలకు పరీక్షలు ప్రారంభమయ్యాయి. అయితే కొన్నిచోట్ల లీకైన ప్రశ్న పత్రం కూడా రాసినట్లు సమాచారం. ప్రశ్నాపత్రం లీకవ్వడానికి కారకులపై చర్యలు తీసుకుంటామని వర్సిటీ అధికారులు తెలిపారు.

తుళ్లూరులో 144 సెక్షన్

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల కేంద్రమైన తుళ్లూరు నుండి అంబేద్కర్ స్మృతివనం వరకు జడ శ్రావణ్ బుధవారం చేయనున్న పాదయాత్ర, పేదలకు ఇంటి స్థలాల కేటాయింపును హర్షిస్తూ వైసిపి బైక్ యాత్ర ఒకే సమయంలో ప్రారంభం అవుతున్న దృష్ట్యా పోలీసులు అనుమతి నిరాకరించారు. శాంతిభద్రతల సమస్యను పేర్కొంటూ తుళ్లూరులో 144 సెక్షన్ విధించారు.

ఎఐఎస్‌తో మాట్లాడుతున్న ఎస్పీ ఆరిఫ్ హఫీజ్

ఎస్‌పిని కలిసిన ఎక్సైజ్ ఎఐఎస్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా ఎస్‌పి ఆరిఫ్ హఫీజ్‌ను జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.జయమౌనిక శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రూపు-1లో ఇటీవల ఎంపికైన ఆమె తొలిసారి గుంటూరులో ఎఐఎస్‌గా నియమితులయ్యారు. కృష్ణా జిల్లా బోంతపాడుకు చెందిన ఆమె తండ్రి వెంకట్రావు పోలీసు శాఖలో ఎస్‌ఐగా పని చేస్తున్నారు.

డీఎల్పీవోగా రమణయ్య బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - నరసరావుపేట :

నరసరావుపేట డివిజనల్ పంచాయతీ అధికారిగా డాక్టర్ పి.రమణయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు నియామక పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ నుండి జిల్లా పంచాయతీ అధికారి విజయ్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో అందుకున్నారు. డాక్టర్ పి.రమణయ్యను ఇఒపిఆర్‌డిలు, రెవెన్యూ అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్‌గా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు, శావల్యాపురం, బొల్లాపల్లి మండలాల పరిధిలోని ఈపూరు వ్యవసాయ మార్కెట్ యార్డు గౌరవాధ్యక్షులుగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, చైర్మన్‌గా చుండూరి వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మన్‌గా బెలూం శ్రీరామరెడ్డితో పాటు 17 మంది పాలకవర్గ సభ్యులు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడినట్లు మార్కెట్ యార్డు కార్యదర్శి మురళి శుక్రవారం తెలిపారు. నూతన నియామక సభ్యులు ఈనెల 10వ తేదీన స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు యార్డు కార్యదర్శి తెలిపారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 81,402
మిర్చి ఎగుమతి	: 94,975
మిర్చి నిల్వ	: 30,645

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 22,000
నెం.5	10,500 - 21,000
273	14,000 - 20,500
341	10,000 - 23,000
4884	11,000 - 18,000
సూపర్ 10	13,500 - 14,500
నాన్ ఎసి	
తేజ	9,000 - 23,500
బడిగి	10,000 - 22,000
దేవనూరు డీలక్స్	9,000 - 20,000
తాలుకాయలు	5,500 - 13,500

బంగారాన్ని ప్రయాణికులకు ఇచ్చిన ఆటో డ్రైవర్

ప్రజాశక్తి-మంగళగిరి

తన ఆటోలో ప్రయాణీకులు మర్చిపోయిన బ్యాగ్గును తిరిగి వారికి అందజేసిన ఘటన మంగళగిరి పట్టణంలో శుక్రవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. బెంగుళూరుకు చెందిన బురదగడ్డ సునీల్ కుమార్ తన బంధువుల వివాహ వేడుకలకు హజరయ్యేందుకు ఈనెల 10వ తేదీ తన భార్యతో కలిసి మంగళగిరి వచ్చారు. అనంతరం 11వ తేదీ విజయవాడలో బెంజ్ సర్కిల్ వెళ్లేందుకు ఓ ఆటో మాట్లాడుకుని వెళ్లారు. ఈ క్రమంలో ఆటోలో వారు వెంట తెచ్చుకున్న సంచిని మర్చిపోయారు. బ్యాగును మర్చిపోయిన విషయాన్ని గుర్తించిన ఆటో డ్రైవర్ జగన్నాథం వెంకటేష్ సంచిలోని ఐడీ కార్డు ఆధారంగా బురదగడ్డ సునిల్ కుమార్‌కు ఫోన్ చేసి విషయం చెప్పారు. అనంతరం బ్యాగును మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. దీంతో బాధితులను పిలిపించి ఆటో డ్రైవర్ ద్వారా సిఐ అంకమ్మరావు అందజేయించారు. బ్యాగులో సుమారు రూ.4 లక్షలు బంగారు ఆభరణాలు ఉన్నాయి. వెంకటేష్‌కు సునీల్‌కుమార్ కుటుంబీకులు కృతజ్ఞతలు తెలపగా సిఐతోపాటు పలువురు అభినందించారు.

బ్యాగును అందిస్తున్న ఆటో డ్రైవర్ వెంకటేష్

అరచేతిలో నాణెం.. అంతలోనే మాయం..

నోటిలో మంటలతో మ్యాజిక్ ప్రదర్శన

ప్రజాశక్తి-తాడేపల్లి

తన కళ్ల ముందుకు కూర్చున్న పిల్లలందరి ముందు అరచేతిలో రూపాయి చూపించి అబ్రకదబ్ర అంటూ అంతలోనే రూపాయిని మాయం చేశారు ప్రముఖ ఇంద్రజాలికులు క్రాంతికార్. ఏమీలేని అరచేతి నుంచి పువ్వును తెప్పించారు. ఈ ప్రక్రియను మ్యాజిక్‌లో ఫామింగ్ అని అంటారు. ఓ అమ్మాయిని లేదా అబ్బాయిని పిలిచి తన చేతిలో ఉన్న రూపాయి నాణాన్ని వారి జడ నుంచి, జుట్టు నుంచి తెప్పించారు.మండుతున్న కర్పూరాన్ని అరచేతిలో పెట్టుకుని పిల్లల చేత నోట్లో వేసుకుని మింగేసే మ్యాజిక్‌ను విశ్రాంత ఎంపిడిఒ ఆదినారాయణ చేసి చూపించారు. పిల్లలు కేరింతలతో పాటు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. భారత్ అనే ఆరు ఇంగ్లీషు అక్షరాలను తీసుకుని వాటిని ఒక్కో అక్షరాన్ని చింపేసి మరలా ఒకే కాగితం మీద భారత్ వచ్చే విధంగా మ్యాజిక్ చేయించారు. బి అంటే బీహార్, హెచ్ హర్యానా, ఎ ఆంధ్రప్రదేశ్, ఆర్ రాజస్థాన్, ఎ అరుణాచల్‌ప్రదేశ్, టి తమిళనాడు అని చెబుతూ భారతదేశాన్ని విచ్ఛిన్నం కానివ్వబోమని, సమైక్యంగానే ఉంచుతామనే సందేశాన్ని ఈ మ్యాజిక్ షో ద్వారా పిల్లలకు తెలియజెప్పారు. ఈ సందర్భంగా క్రాంతికార్ మాట్లాడుతూ మ్యాజిక్ నేర్చుకోవడం ద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, శాస్త్రీయ దృక్పథం అలవడుతుందని అన్నారు. ఎంటిఎంసి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి మాట్లాడుతూ శిక్షణను 17వ తేదీ వరకూ నిర్వహిస్తామని చెప్పారు. నేర్చుకున్న అంశాలపై విద్యార్థులు మూడ్రోజులపాటు ప్రదర్శిస్తారని తెలిపారు. 18వ తేదీ విజయవాడ ఎంబివికెలో వందలాది మంది సమక్షంలో సమ్మర్ క్యాంపులో నేర్చుకున్న మ్యాజిక్ ప్రదర్శన ఉంటుందన్నారు.

కెఎల్‌యు పరిశోధకుడునికి ఎక్సలెన్స్ అవార్డు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్ విశ్వవిద్యాలయంలోని బయోటెక్నాలజీ విభాగంలో పోస్ట్ డాక్టోరల్ రీసెర్చ్ ఫెలోగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ షేక్ చాంద్‌బాషకు అరుదైన అవార్డు లభించింది. న్యూఢిల్లీకి చెందిన ఫ్రెండ్‌షిప్ ఫోరమ్ అనే జాతీయ సంస్థ పరిశోధనా రంగంలో అత్యంత ప్రతిభ ప్రదర్శించిన పలువురి పరిశోధనలు పరిశీలించి వాటిలో నుండి అత్యుత్తమ పరిశోధనకు గాను డాక్టర్ చాంద్‌బాషకు ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ కోసం 'బెస్ట్ ఇండియన్ గోల్డెన్ పర్సనాలిటీస్ అవార్డ్'ను ప్రదానం చేశారు. ఈ అవార్డుతో పాటు బ్రాంజ్‌మెడల్ అందజేశారు. వర్సిటీ ప్రో చాన్సలర్ డాక్టర్ కెఎస్.జగన్నాధరావు, పరిశోధన- అభివృద్ధి విభాగ డీన్ డాక్టర్ జయకుమార్ సింగ్‌లు శుక్రవారం డాక్టర్ షేక్ చాంద్‌బాషను అభినందించారు. డాక్టర్ చాంద్‌బాషా యొక్క పరిశోధన థీమ్ అల్జీమర్స్ (మతిమరుపు) వ్యాధి యొక్క పాథోఫిజియాలజీ (ఎడి) అని పేర్కొన్నారు. గతంలో డాక్టర్ చాంద్‌బాషాను ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ న్యూరోకెమిస్ట్రీ (ఐఎస్ఎన్), ఇంటర్నేషనల్ బ్రెయిన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఐబిఆర్ఒ) అమెరికాలో జరిగిన సదస్సుకు ఆహ్వానించారని, వీటితోపాటు క్యు 1 జర్నల్‌కు అసోసియేట్ ఎడిటర్‌గా పనిచేశారని తెలిపారు. చాంద్‌బాషాకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

యూనియన్ బ్యాంకు డబ్బు మళ్లీ మాయం

తన ఖాతలో రూ.70 వేలు గల్లంతైనట్లు బాధితురాలి ఫిర్యాదు

ప్రజాశక్తి - రెంటచింతల : మండల కేంద్రమైన రెంటచింతలలోనే యూనియన్ బ్యాంకులో రూ.70 వేలు మాయమైనట్లు సిఐ జయకుమార్‌కు బాధితురాలు శుక్రవారం ఫిర్యాదు చేశారు. మండలంలోని రెంటాలకు చెందిన ఆశ వర్కర్ పల్లె అనురాధ యూనియన్ బ్యాంకులో ఖాతా కలిగి ఉన్నారు. ఆమె ఖాతా నుండి ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో, మార్చి 21, 22, 23, 24 తేదీల్లో రోజుకు రూ.10 వేల చొప్పున మొత్తం రూ.70 వేలు మాయమైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తాజా ఘటనతో యూనియన్ బ్యాంకులోని తమ ఖాతాల నుండి నగదు పోగొట్టుకున్న వారి సంఖ్య 11కు పెరిగింది. అయితే వీరిలో ముగ్గురే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవలే దంపతులు రూ.68 వేలను పోగొట్టుకున్న విషయం తెలిసిందే.

ఉరేసుకుని ఆత్మహత్య

ప్రజాశక్తి - తాడికొండ : ఉరేసుకుని భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని బేజాతపురంలో శుక్రవారం చోటుచేసుకుంది. దీనిపై మృతుని భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. మండల కేంద్రమైన మేడికొండూరుకు చెందిన షేక్ మస్తాన్‌వలి (40)కి బేజాతపురానికి చెందిన మహిళతో 15 ఏళ్ల కిందట వివాహమైంది. కారు డ్రైవర్ అయిన మస్తాన్‌వలి మద్యానికి బానిస కావడంతో కుటుంబంలో కలహాలు వచ్చాయి. దీంతో దంపతులిద్దరూ తమ కుమార్తె, కుమారుణ్ణి తీసుకుని బేజాతపురానికి వచ్చి పదేళ్లుగా అక్కడే ఉంటున్నారు. ఈ క్రమంలో మస్తాన్‌వలి నాలుగు రోజులుగా మద్యం తాగుతూ పనికి వెళ్లకుండా ఇంటి వద్దే ఉంటున్నాడు. శుక్రవారం ఇంట్లోని వారు పొలం పనికి వెళ్లగా మస్తాన్‌వలి ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు మృతుని కుటుంబీకులకు సమాచారం ఇవ్వడంతో వారొచ్చి పరిశీలించగా అప్పగికే మృతి చెందాడు.

ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - మాచర్ల : ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కాలేజీల్లో 2023-24 సంవత్సరానికి ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు పల్నాడు జిల్లా కన్వీనర్, మాచర్ల ప్రభుత్వ ఆర్ఐటిఐ కాలేజి ప్రిన్సిపాల్ సిహెచ్ఎస్‌వి ప్రసాద్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐ.ఎపి.జిఒవి.ఇన్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు జూన్ 6వ తేది సాయంత్రం 5గంటల వరకు అవకాశం ఉంటుందని, దరఖాస్తు దారులకు మాచర్ల ప్రభుత్వ ఆర్ఐటిఐలో కౌన్సిలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. కౌన్సిలింగ్‌కు విద్యార్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో రావాలని, ఇతర వివరాలకు 9440339878కు సంప్రదించాలని సూచించారు.చేసుకోవాలన్నారు.

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ) రి.నెం. **ABC-CS/006/2015,**
H.O. ABCCS, Endowments Commissionersate Campus, Gollapudi, Vijayawada, Krishna (D), A.P - 521 225, Ph : 0866-6650307
B.O : ABCCS, ABCCS, C/o yadavalli Vari Satram, Beside Modern Theatre, Kothapeta, Guntur, Guntur (D), A.P-522201 Ph : 0863-2958557

ఈ ప్రకటనలోని వారి తాలూకా ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తి పై సొసైటీ నందు తనఖా పెట్టి, సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు తనఖాపై సొసైటీవారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరములను రిజిష్టరు పోస్టు విత్ ఎక్నాలెడ్జిమెంట్ ద్వారా బ్యాంకుకు తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

వ.నెం.	పేరు	స్థిరాస్తి వివరములు
1.	Mr. Vedantham Murali Ranganath S/o VSSKCB Acharyulu Gl: 34577 Mobile No. 9701920859 Mr. Vedantham Sesha Kesava Rajan S/o : Vedantham Murali Ranganath App No - 87450 Mobile No. 7032565162.	An extent of 387 Square Yards or 327.57 Sq. Mts of House site along with RCC roofed Building there in D.No. 356-6, Assessment No. 2751, Situated at Dr.No.4-76/4 Near Dr.No. 4-77 Block No.4, Cherukupalli Village Panchayat and Mandal, Guntur Dist AP - 522309. Value : Rs.29.65 Lacs

Guntur
Dt. 12/05/2023

Sd/- DVS PAVAN KUMAR
Branch Manager

Before the Commissioner for Employees Compensation : Guntur
(Asst. Commissioner of Labour)
M.P. No. 2/2022

Between :
Kalakoti Sivamma and others... Applicants
And
Mulpuru Sekhar Satya Ajay Kumar
and another ... Opposite parties
Op1 :- Mulpuru Sekhar Satya Ajay Kumar, S/o Kurma Rao, Plot No. B-201, Sri Sai Krishna Apartments, Saibaba Temple Centre, Stella College Area, Main Road, RTC Colony, Vijayawada.

పై నెంబరు పిటీషన్‌ని పిటీషనర్లు నష్టపరిహారం కోరుచూ పై నెంబరు ఎం.పి.ని దాఖలు చేసినారు. అందులో 1వ ఆపోజిట్ పార్టీ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టువారు ఈ వార్తాపత్రిక ద్వారా మీకు తెలియజేయమని ది. 18-5-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు మధ్యాహ్నం 3.00 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 18-5-2023

ఇట్లు
V.Brahma Reddy,
Advocate for Applicants
Guntur.
Cell : 98664 48668

ప్రకటన

గుంటూరుజిల్లా, చేబ్రోలు మండలం, వడ్లమూడి గ్రామ కాపురస్తురాలు, నా క్లయింటు అయిన రేపల్లె సుబ్బారావుగారి భార్య రేపల్లె శివనాగ మల్లేశ్వరి వారి ద్వారా సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటుకు చెందిన వడ్లమూడి గ్రామపంచాయతీలోని డి.నెం. 420 రులో య.0-53 1/3 సెంట్లు మాగాణి భూమి గల సెటిల్‌మెంట్ దస్తావేజు నెం. 2272/2014రుగా చేబ్రోలు స.రి వారి ఆఫీసు నందు నా క్లయింటు శివనాగమల్లేశ్వరి గారి పేరున రిజిష్టరు కాబడియున్నది. ది.01-05-2023వ తేదీన సదరు ఒరిజినల్ దస్తావేజును తీసుకొని వడ్లమూడి నుండి చేబ్రోలు ఆటోలో వచ్చుచుండగా మార్గంమధ్యలో దస్తావేజు జారిపోయినది. చేబ్రోలు నుండి వడ్లమూడి వరకు వెతికినప్పటికి మార్గంమధ్యలో కనిపించిన వారిని అడిగినప్పటికి సదరు దస్తావేజు దొరకలేదు. సదరు దస్తావేజు యవ్వరికైనను దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్లకు తెలియపరచగలరు. అట్లు తెలియపరచక దస్తావేజును ఎవ్వరైనను ఏ విధముగానైనను అన్యాక్రాంతములు చేసినచో అది చెల్లనేరవు. అట్లుకాక సదరు దస్తావేజును అన్యాక్రాంతములు చేసిన వారిపై నా క్లయింటు అయిన రేపల్లె శివనాగమల్లేశ్వరి తీసుకును సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులవుదురు.

ఇట్లు
తాడిబోయిన శ్రీనివాసరావు,
అడ్వకేట్ / నోటరీ,
చేబ్రోలు.
సెల్: 9985037928, 9014599933.

తొలగించిన జాబ్ కార్డులు పునరుద్ధరించండి

ప్రజాశక్తి-బెల్లంకొండ

నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్ కారణంగా తొలగించిన జాబ్ కార్డులను వెంటనే పునరుద్ధరించాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వర రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ రక్షణ కోసం పని ప్రదేశాల వద్దకు పర్యటన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బెల్లంకొండ మండలం నందిరాజుపాలెం, నాగిరెడ్డిపాలెం గ్రామాలలో ఉపాధి పని ప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కూలీలతో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు కొత్త కంప్యూటర్ సిస్టం తీసుకొచ్చినందువల్ల అమలులో ఉన్న జాబ్ కార్డులు అనేకం డిలీట్ అయ్యాయని, ముఖ్యంగా నందిరాజుపాలెంలో 60 కార్డులు తొలగించబడ్డాయని, వాటిలో సుమారు 150 మంది ఉపాధి కూలీలు నమోదై ఉన్నారని ఈ కారణంగా వారిని పనులకు రానివ్వడం లేదని అన్నారు. ఉపాధి హామీ పథకం రక్షణ కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల గురించి ఉపాధి కూలీలకు ఆయన వివరించారు. మెట్ల వ్యవస్థను పునరుద్ధరించాలని, మంచి నీళ్లకు పనిముట్లకు అలవెన్సులు పునరుద్ధరించాలని, సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని, ఎన్ఎంఎంఎస్ యాప్ రద్దు చేయాలని, ఉపాధి హామీ వేతనాలను రూ.600 కు, పని దినాలు 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22వ తేదీ కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు హాజరు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు మండల కార్యదర్శి చిన్నం పుల్లారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చేతుల ఆంజనేయులు పాల్గొన్నారు

బెల్లంకొండ మండలంలో కూలీలతో మాట్లాడుతున్న వ్యకాస పల్నాడు జిల్లా కార్యదర్శి లక్ష్మీశ్వరరెడ్డి

పెదమక్కెనలో రాస్తారోకో చేస్తున్న సాంఘిక బహిష్కరణ బాధితులు

పరిహారం చెల్లించాలని బాధితుల రాస్తారోకో

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

20 సంవత్సరాల క్రితం సంఘటనలో సాంఘిక బహిష్కరణకు గురైన వారికి పరిహారం చెల్లించాలని కోరుతూ పెదమక్కెన బాధితులు నిరాహారదీక్షలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవటంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధితులు రోడ్డుపై బైఠాయించి, రాస్తారోకో చేశారు. సత్తెనపల్లి మండలం పెదమక్కెన వద్ద సత్తెనపల్లి-అమరావతి దారిపై బాధితులు శుక్రవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ సాంఘిక బహిష్కరణ జరిగి 20 సంవత్సరాలు అయిన సంఘటన కోర్టులో రుజువై నిందితులకు శిక్షలు పడ్డ, జీవో నెంబర్ 95 ప్రకారం నష్టపరిహారాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టాన్ని జిల్లా కలెక్టర్ అమలు చేయాలని డిఆంఇ వినాయకంను జిల్లా నుంచి బదిలీ చేయాలని, దీక్ష శిబిరాన్ని సందర్శించి బాధితులు గోడు వినాలని ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చినబాబు డిమాండ్ చేశారు

ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

ప్రజాశక్తి-వినుకొండ

స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు అంతర్జాతీయ దినోత్సవం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బుచ్చిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నైటింగేల్ ఈ దేశానికి గొప్ప వెలుగునిచ్చిందని మీ అందరూ ఆమెను ఆదర్శంగా తీసుకుని ఆమె సేవలను గుర్తుంచుకొని ప్రజలకు సేవలందించాలన్నారు. అనస్థీషియ డాక్టర్ రజాక్ మాట్లాడుతూ డాక్టర్ కంటే ఎక్కువగా సమయం కేటాయించి నర్సులు 24 గంటలు ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన ఆరోగ్య మిత్ర ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వారి కుటుంబాలకు దూరంగా ఉండి నర్సులు చేసిన సేవలను కొనియాడారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలను స్థానిక ఏరియా వైద్యశాలలో అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ వెంకట్రావు మాట్లాడారు. ఈ సందర్భంగా సీనియర్ నర్సులను కమిటీ ఘనంగా సత్కరించారు.

సత్తెనపల్లిలోని ఏరియా వైద్యశాలలో సన్మానించిన నర్సులతో వైద్య బృందం

విత్తనాలు కొనుగోలు చేస్తే రసీదులు తప్పనిసరి

ప్రజాశక్తి-అచ్చంపేట

మండలంలోని పెదపాలెం, కొండూరు గ్రామాల్లో రైతులకు ఖరీఫ్ సాగుపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖాధికారి ఎస్.కె సుగుణ వేగం, పశువైద్యాధికారి స్వాతి దేవి రైతులకు పలు సూచనలు చేశారు. అధికారులు మాట్లాడుతూ ముందుగా రైతులందరూ వేసవి దుక్కులు వేసి పొలాన్ని చదును చేసుకోవాలని, భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వాడాలని, లైసెన్స్ ఉన్న డీలర్ దగ్గర విత్తనాలు కొనాలని, దానికి తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని రైతు దగ్గర ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. పచ్చిరొట్ట ఎరువులు, కౌలు రైతులకు పంట సాగు హక్కుపత్రం, పిఎం కిసాన్ తదితర అంశాల గురించి వివరించారు. ఈ కేవైసీ పెండింగ్ ఉన్న రైతులందరూ చేయించుకోవాలని సూచించారు. యంత్ర సేవా పథకం, డ్రోన్స్, వ్యాక్సినేషన్, డి వార్మింగ్,మెరుగైన వైద్యం గురించి తెలిపారు.

ఆవోపా ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మాచర్ల

స్థానిక ఆవోపా ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి కార్యాలయం ఎదురుగా ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆవోపా అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ ఆవోపా సభ్యులు మేడం నాగేశ్వరరావు తల్లి కోటిరత్నం జ్ఞాపకార్థం ఈ చలివేంద్రం నిర్వహించేందుకు ముందుకు రావడం హర్షణీయమన్నారు. వేసవి తాపాన్ని తీర్చేందుకు చలివేంద్రం ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆవోపా ప్రతినిధులు జయవరపు ప్రసాద్, తిరువీధులు వెంకటనాగేశ్వరరావు, పందిరి నరసింహారావు, నేరళ్ళ బ్రదర్స్, పోలా రాజేష్, వి శివ పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-పెదకూరపాడు

గర్భిణిలు, బాలింతలు అందరూ పౌష్టికాహారం తీసుకోవాలని తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రియాంక అన్నారు. శుక్రవారం మండలంలోని పాటిబండ్లలో గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామంలో పర్యటించారు. ఆ గ్రామంలోని పలు కాలనీలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు తహశీల్దార్ క్షమారాణి, ఎండిఓ నరసింహారావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సానుభూతిపరుడు కృష్ణమూర్తి మృతి .. సిపిఎం నివాళి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని నార్నెపాడులో సిపిఎం సానుభూతిపరుడు అనపర్తి కృష్ణమూరి (85) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు.ఈ సందర్భంగా మండల సిపిఎం నాయకులు, ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గుంటుపల్లి బాలకృష్ణ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు కృష్ణమూర్తి కృషి చేశారని కొనియాడారు. అంతేకాకుండా, పార్టీ సానుభూతిపరుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నే వారని చెప్పారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం నాయకులు నూకారపు సాంబశివరావు, కూరపాటి ప్రభాకర్,ఇంజం శ్రీను పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-ఈపూరు: మండలంలోని ముప్పాళ్ళ, కొచ్చర్ల, ఈపూరు,ఊడిజెర్ల, విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలలో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి షేక్ రఫీ తెలిపారు. **రొంపిచర్ల:**మండలంలో అన్ని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఎఇ కె.రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలకు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

14న సచివాలయం ముట్టడిని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్వచ్ఛభారత్ క్లాప్ మిత్ర కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతూ 8వ రోజు పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువులో జరుగుతున్న నిరవధిక సమ్మె సందర్భంగా సిఐటి యు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాటాడుతూ కార్మికులకు నెలలు తరబడి జీతాలు రాక ఇబ్బందులు పడుతుంటే అధికారులు, గ్రామ సర్పంచ్ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జీతాల సమస్య వెంటనే పరిష్కారం చేయకపోతే సోమవారం తుమ్మల చెరువులోని సచివాలయ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. స్వచ్ఛభారత్ కార్మికులకు రూ. 6,000 చొప్పున ఐదు నెలల వేతనం ఇవ్వాలని, ఈ వేతనాలు కాక గ్రామపంచాయతి నుంచి నెలకు రూ.2,000 చొప్పున ఆ గ్రామ సర్పంచ్ పెంచి ఐదు నెలల చొప్పున ఇచ్చి, పంచాయతీలో నిధులు లేవు అనే సాకుతో 30 నెలల వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు. జీతాల సమస్య పరిష్కారం కోసం ఈ నెల 14న సచివాలయం ముట్టడి కార్యక్రమంలో కార్మికులు, గ్రామపెద్దలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమ్మె శిబిరంలో క్లాప్ మిత్ర కార్మికులు భైరపోగు రాజేషు, గుడిపాటి సుందర్రావు,సామేలు, సుందర్ రావు , దళిత కాలనీవాసులు బైరిపోగు అంకారావు, వెంకయ్య, వెంకటరత్నం ,పసుపులేటి వెంకటేష్ ,తదితరులు మద్దతు తెలిపారు.

చిర్రావూరులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి : ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు మోదుగుల శ్రీనివాసరెడ్డి, కాజా వెంకటేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాడేపల్లి మండల పరిధిలోని చిర్రావూరు, గుండిమెడ గ్రామాలలో మొక్కజొన్న అధికంగా రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో కొనుగోలు కేంద్రం లేకపోవడం వలన మొక్కజొన్న రైతులు రూ.1600 కింటా మొక్కజొన్నను అమ్ముకుంటున్నారని అన్నారు. గతంలో చిర్రావూరి గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పిన వ్యవసాయ అధికారులు ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేసి, రైతుల వద్ద నుండి మొక్కజొన్న కొనుగోలు చేయలేదన్నారు. తక్షణమే మొక్కజొన్న వేసిన రైతులను ఆదుకునేందుకు కనీస మద్దతు ధర రూ.1962లకు కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

టిడిఆర్ బాండ్లు త్వరితగతిన అందజేయాలి

నగర కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో రోడ్ల విస్తరణ జరిగిన ప్రాంతాల్లో నిబంధనల మేరకు టిడిఆర్ బాండ్లు ఇవ్వడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో రోడ్ల విస్తరణ జరిగిన ప్రాంతాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు మంజూరు చేయాల్సిన టిడిఆర్ బాండ్లు ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఇవ్వలేదని, వెంటనే ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఏటి అగ్రహారం పనులు వేగంగా జరగాలని, విస్తరణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. మీడియా డివైజ్ డిస్‌ప్లే ఫీజులు వసూళ్లు తక్కువగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేసి, ఏసిపిల వారిగా ఈ నెలాఖరు నాటికి



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

వసూళ్లు నూరు శాతం జరిగేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. భవన నిర్మాణ వ్యర్థాలను నిర్మాణదారులు ఇష్టానుసారం రోడ్ల మీద వేస్తున్నారని, అటువంటి వారిని గుర్తించి వారి నుండి అపరాధ రుసుం వసూళ్లు చేసి, వ్యర్థాలను తొలగించాలని సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను ఆదేశించారు. రీ సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటి ప్లానర్లు మూర్తి, కోటయ్య, ఏ.సి.పి. అశోక్ కుమార్, టి.పి.ఎస్.లు పాల్గొన్నారు.

దుగ్గిరాల పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న రామకృష్ణ, ముప్పాళ్ల తదితరులు

రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం : సిపిఐ

ప్రజాశక్తి-దుగ్గిరాల :అకాల వర్షాలకు పంటలు తీవ్రంగా నష్టపోతే ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించలేదు, కనీసం రైతులను పరామర్శించలేదని సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. ముఖ్యమంత్రి ఎక్కడికన్నా వెళితే పరదాలు కట్టుకుని తిరుగుతున్నారని, రైతులు సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి ముఖ్యమంత్రిని కలసి వివరించాలని ప్రయత్నిస్తే అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌లకు తరలించారన్నారు. అరెస్టులకు భయపడేది లేదని, రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం జరుపుతామన్నారు. పెట్టుబడి పెరిగి, గిట్టుబాటు ధర లేని క్లిష్ట పరిస్థితుల్లో అకాల వర్షాలు రైతులను నట్టేట ముంచాయన్నారు. రైతాంగం దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నదని శనివారం ముఖ్యమంత్రిని కలిసి రైతుల సమస్యలను తెలియజేస్తామన్నారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి గింజ కొనుగోలు చేస్తామన్నారు కానీ, ఒక్క గింజ కూడా కొనలేదని విమర్శించారు. ఆర్‌బికెల ద్వారా కొన్న ధాన్యానికి ఇంతవరకు డబ్బు చెల్లించలేదని, ఆఫ్ లైన్ ఆన్లైన్ తేడాలు చూపిస్తున్నారన్నారు. ఆ తేడా లేకుండా కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బు చెల్లించాలన్నారు. 17 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నలు పండితే 66 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తామని జీవో జారీ చేశారన్నారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పసుపు పంటను సాంకేతిక కారణాలతో కొనుగోలు చేయండం లేదన్నారు. ప్రభుత్వం రైతులను వ్యాపారుల దయాదాక్షిన్యాలకు వదిలేసిందని విమర్శించారు. ఏ రోజు ముఖ్యమంత్రి రమ్మన్నా ఆ రోజు వెళ్లి రైతుల సమస్యలు తెలియజేస్తామన్నారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అన్నారు పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు వచ్చాయి ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేసినట్లయితే రైతులు నష్టపోయే వారి కారని అన్నారు .ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం కార్యదర్శి జమలయ్య కంచర్ల కాశయ్య జాలాది పాల్గొన్నారు.

రైతులను ఆదుకోండి

గుంటూరు కలెక్టరేట్ ఎదుట టిడిపి నేతల నిరసన దీక్ష

పాల్గొన్న కన్నా, దూళిపాళ్ల, ఆలపాటి, ఆనంద్‌బాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోని వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టరేట్ ఎదుట శుక్రవారం నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షత వహించారు. అనంతరం రైతు

మాట్లాడుతున్న మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందించారు. మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రైతుల పంటలు దెబ్బతిని కన్నీరు పెడుతుంటే... నష్ట పరిహారం చెల్లించమని జగనన్నకు చెబుతున్నా తాడేపల్లి ప్యాలెస్‌లో సేదతీరుతున్నారే గానీ రైతుల ఆర్తనాదాలు పట్టించుకోవడం లేదన్నారు. నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ రైతులు నానా యాతనలు పడి పంటలు పండిస్తే, అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయామని... కనీసం అధికారులు తమ వంక కన్నెత్తి కూడా చూడలేదని ఇలా అయితే తాము బ్రతకలేని పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారని తెలిపారు. మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు అతలాకుతల మయ్యారని అన్ని ప్రాంతాలలో అన్ని పంటలు పండించే రైతాంగం పూర్తిగా దెబ్బతిన్నారని అన్నారు. పంట నష్టం మీద ఇప్పటివరకు జగన్ రెడ్డి నోరు మెదపలేదన్నారు. దీనిని బట్టి రైతాంగం పట్ల జగన్ రెడ్డికి వున్న చిత్తశుద్ధి స్పష్టంగా మనకి అర్థమవుతుందన్నారు. ప్రభుత్వానికి నిజంగా రైతును ఆదుకోవాలని ఉంటే పంట నష్టాన్ని తగ్గించేందుకు టార్పాలిన్ పట్టాల పంపిణి అయినా చేసుండే వారని అన్నారు.పంటలను కొనుగోలు చేస్తున్నామని అబద్ధ ప్రకటనలు చేయడం దుర్మార్గం అన్నారు. మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ జగన్ రెడ్డి ఎన్నికల ముందు 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. టిడిపి నాయకులు మాకినేని పెదరత్తయ్య, జి.వి.ఆంజనేయులు, నసీర్ అహ్మద్ చదలవాడ అరవిందబాబు, మన్నవ మోహన కష్ణ, మానుకొండ శివప్రసాద్, కూచిపూడి విజయ, కనపర్తి శ్రీనివాసరావు, దామినేని శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య, నూతలపాటి రామారావు, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, యం. ధారు నాయక్, బొర్రు రామారావు, నాయుడు ఓంకార్, గింజుపల్లి వెంకటేశ్వరరావు, చందోలు శోభారాణి, నక్కల అగస్టీన్, ఈరంటి వరప్రసాద్, పోతురాజు సమతా, వేములకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-తెనాలి :విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పట్టణంలో, రూరల్ ప్రాంతాల్లో కొన్ని చోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నన్నట్లు విద్యుత్ డిఈ బి.అశోక్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ప్రజలు గమనించి సహకరించాల్సిందిగా కోరారు.

పంట నష్టం 33 శాతం దాటితే నమోదు : డిఎఒ

ప్రజాశక్తి-తెనాలి

మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేస్తామని, రైతులు రైతు భరోసా కేంద్రాల్లో పంటల వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఎన్. వెంకటేశ్వర్లు చెప్పారు. రూరల్ గ్రామం తేలప్రోలు, పట్టణ శివారులో చినరావూరు, ఐతానగర్ ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించిన ఆయన వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, విఆర్వోలతో కలిసి పంట నష్టం అంచనా వేస్తున్నట్లు చెప్పారు. 33శాతంకు పైగా నష్టపోయిన పొలాలను మాత్రమే నమోదు చేస్తామన్నారు. జొన్న, మొక్కజొన్న పంటలు కోసిన తరువాత నష్టపోయిన పంటను అంచనా వేసి, వారి వివరాలను ప్రభుత్వానికి పంపుతామన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయా ధికారి జి.ప్రేమ్‌సాగర్, ఏఈవో మోహన్, పాల్గొ న్నారు.

'జగనన్నకు చెబుదాం' అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జగనన్నకు చెబుదాం ద్వారా ప్రజలు అందించిన అర్జీలకు సాధ్యమైనంత వేగవంతంగా మెరుగైన పరిష్కారం అందించేలా ప్రాజెక్టు మేజేన్మెంట్ యూనిట్ (పీయంయు) లోని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి రాజకుమారితో కలసి జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారం పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు మేనేజ్మెంట్ యూనిట్‌లో నియమించిన వివిధ శాఖల అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆశిస్తున్నారని, ప్రజలు ఆశించిన స్థాయిలో సమస్యలకు మెరుగైన పరిష్కారం అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 1902 ద్వారా ఫోన్ చేసి ప్రజలు తెలిపిన సమస్యలను పీయంయులోని అధికారులు సమస్యల వివరాలను సంబంధిత శాఖ అధికారికి ఫార్వార్డ్ చేసి 24 గంటల్లో పరిశీలించేలా పర్యవేక్షించాల్సి వుంటుందన్నారు. పీయంయులోని అధికారులు కలెక్టర్ తరపున సమస్యల పరిష్కారంపై అన్ని శాఖల అధికారులతో స్వయంగా మాట్లాడి విత్ ఇన్‌ఎస్‌ఎల్‌ఏలో సమస్యను సక్రమంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ కారణాల వల్ల పరిష్కరించుటకు వీలులేని సమస్యలను సైతం అర్జీదారులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా వివరించి ఎండార్స్ మెంట్లు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమం అర్జీలపై కలక్టరేట్ లోని జిల్లా స్థాయి అధికారి నుండి సచివాలయంలోని గ్రామ స్థాయి అధికారి వరకు సీరియస్‌గా దష్టిపెట్టి మెరుగైన పరిష్కారం అందించేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ కే. చంద్ర శేఖర రావు, ప్రాజెక్టు మేజేన్మెంట్ యూనిట్ లో నియమించిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిపిఎం అభిమాని రోశయ్య కన్నుమూత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ సభ్యుడు వడ్డేశ్వరం రోశయ్య (67) శుక్రవారం ఉదయం ఆయన నివాసంలో కన్నుమూశారు.గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో రోశయ్య బాధపడు తున్నారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. రోశయ్య మృతి వార్త తెలుసుకున్నా సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి శుక్రవారం రోశయ్య మృతదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళి అర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం వడ్డేశ్వరం గ్రామ శాఖ కార్యదర్శి వడ్డేశ్వరం పున్నయ్య, నాయకులు వడ్డేశ్వరం బాబురావు, గుడిసె శ్రీనివాసరావు, వడ్డేశ్వరం రాజు, కృష్ణవేణి ఉన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

ప్రజాశక్తి-తాడేపల్లి : సిరి సంపదలు ముఖ్యం కాదని, మనిషికి ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని, పెద్దలు చెప్పినట్లు ఆరోగ్యమే మహాభాగ్యమని డాక్టర్ ఎస్.విజయకుమార్ తెలిపారు. తాడేపల్లి జెసిజిపి ఆధ్వర్యంలో మేరుగ అబ్రహం నిర్వహించిన ఆరోగ్య సదస్సులో ఆయన మాట్లాడారు. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే శారీరక వ్యాయామం తప్పని సరి అన్నారు. సమయానికి భోజనం చేయడంతో పాట శాఖాహారం తీసుకుంటే మరింత మేలని చెప్పారు. సేవా భారత్ కోఆర్డినేటర్ ఆనందపాల్ మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని తెలిపారు. చిన్న వ్యాయామాలు చేయడంతో పాటు నడక ఆరోగ్యానికి మంచిదని పేర్కొన్నారు. పలు ఆరోగ్య సూత్రాలను ఆయన వివరించారు.

ఐటి కోర్సుల్లో ఎఎస్ఎన్ విద్యార్థులు ఉత్తీర్ణత

ప్రజాశక్తి-తెనాలి :ఐటి రంగంలో మెరుగైన ఉపాధి అవకాశాలున్న అడ్వాన్సు కోర్సుల్లో 252 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎఎస్ఎన్ విద్యాసంస్థల చైర్మన్ అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. ప్రకాశం రోడ్డులోని కళాశాల్లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ బిఎస్సీ, బిసిఏ కోర్సులు చదివే విద్యార్థులు యాడ్ కోర్సులుగా ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ వంటి కోర్సులు వర్చువల్ విదానంలో పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఐటి రంగంలో మంచి వేతనంతో, ఉపాధి లభిస్తుందని చెప్పారు. కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.రాంచంద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్‌సి సెల్ అధ్యక్షులుగా కోటేశ్వరరావు

ప్రజాశక్తి-మాచర్ల

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులుగా కొమ్ము కోటేశ్వరరావును నియమించినట్లు పార్టీ ఇన్‌చార్జి డాక్టరు యరమల రామచంద్రారెడ్డి తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు పట్టణ పార్టీ అధ్యక్షులుగా షేక్ బాబు, రెంటచింతల మండల పార్టీ అధ్యక్షులుగా రాగిడి ప్రతాప్‌బాబు, రెంటచింతల పార్టీ ఎస్.సి సెల్ అధ్యక్షులుగా దొడ్డా వెంకట శ్రీనివాసరావులను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టరు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసేందుకు వీరంతా విశేష కృషి చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర పార్టీల ఆదేశాల మేరకు పార్టీ లక్ష్యాలను ప్రజలకు చేరవేస్తారని తెలిపారు.

వాణిజ్య పంటలతో అధిక రాబడులు

ప్రజాశక్తి-ఈపూరు

వాణిజ్య పంటలు సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఎంపీడీవో ఎ ఉషా కిరణ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వాణిజ్య పంటల సాగు రైతు జీవితం బాగు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి దాసరి నవీన్ కుమార్ మాట్లాడుతూ వాణిజ్య పంటలైన నిమ్మ, నారింజ, బత్తాయి, పువ్వులు, డ్రాగన్ ఫ్రూట్, మామిడి, దానిమ్మ, ఆపిల్ బేర్ సపోటా, సీతాఫలం లాంటి పంటలు సాగు చేసే రైతుల వివరాలు రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేయాలన్నారు. వాణిజ్య పంటలు సాగు చేసే ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న సన్న, చిన్న కారు రైతుల ఏపీఎంఐపీ వారు సూక్ష్మసేద్య పరికరాలైన స్ప్రింక్లర్స్, డ్రిప్ ఇరిగేషన్ నూరు శాతం రాయితీతో లభిస్తాయన్నారు. వీటి వాడకం ద్వారా నీరు, ఎరువుల వినియోగం శాతం పెరిగి పంట నష్టం జరగకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మణ్ రావు, టెక్నికల్ అసిస్టెంట్ హనుమంతరావు పాల్గొన్నారు.

వ్యవసాయ సలహా మండలి సమావేశం

ప్రజాశక్తి- నూజెండ్ల

మండలంలోని పమిడిపాడు రైతు భరోసా కేంద్రం(ఆర్బీకే) నందు మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మండల ప్రత్యేక అధికారి ,సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ) బి.రవిబాబు పాల్గొన్నారు. ఈ సమావేశంను ఉద్దేశించి ఏడిఏ మాట్లాడుతూ పచ్చిరొట్ట పైర్ల సాగుతో నేల సారవంతంగా మారుతుందని తద్వారా రసాయన ఎరువుల భారం తగ్గించుకునే అవకాశం వుంటుందని తెలిపారు. వీటి ప్రాధాన్యతను రైతులు గుర్తిస్తే నేల ఆరోగ్యంగా మారుతుందన్నారు. నామ మాత్రపు ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం కలుగుతున్నందున అన్నదాతలు ఈ పైర్లు సాగు చేసేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. రసాయన ఎరువులు అధికంగా వాడడం వల్ల నేల స్వభావం దెబ్బతింటుందని,వీటిని అధిగమించేందుకు పచ్చిరొట్ట పైర్లు సాగు కీలకమని వివరించారు.

ఇర్లపాడులో ట్రాన్సిట్ వాక్

అధికారులతో కలిసి పర్యటించిన కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి-నాదెండ్ల

పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి శుక్రవారం ఉదయం జిల్లాలో వినూత్నంగా చేపట్టిన గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా నాదెండ్ల మండలం ఇర్లపాడు గ్రామంలో అధికారులతో కలిసి ట్రాన్సిట్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇర్లపాడులోని అన్ని వీధులను ఆయన తిరిగారు. పలు సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు. మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు చెత్తను తీసివేయడం, గడ్డి మొలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మొలిచిన గడ్డిని తీసేయాలని సూచించారు. అనంతరం కూడలిలో మీటరు ఉన్న భావిని పరిశీలించి ఆ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం కిషోర బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించి పలు సలహాలను అందజేశారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి గర్భిణిలకు పౌష్టికాహారం అందజేస్తున్న వివరాలను సేకరించారు. అదేవిధంగా స్టంటెడ్ గ్రోత్ పిల్లలకు ఉపయోగపడేలా శారీరక శ్రమ కోసం సైకిలిన్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వుయ్ లవ్ రీడింగ్ కార్యక్రమం ఎలా జరుగుతుందనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది విద్యార్థులను టీచర్లు దత్తత తీసుకున్నారో తెలుసుకున్నారు. అనంతరం ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో చర్చించారు. అవసరమైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనే విషయమై ఆరా తీశారు.

భూ హక్కు పత్రాల పంపిణీ

ప్రజాశక్తి-నరసరావుపేట

రైతులకు భూ హక్కు పత్రాలు పంపిణీ చేస్తున్న జెసి ఎ. శ్యామ్ ప్రసాద్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే కార్యక్రమంలో హద్దులు నిర్ణయించి మంజూరు చేసిన పత్రాల ద్వారా రాబోయే రోజులలో భూములకు సంబంధించిన అన్ని లావాదేవీలు జరుగుతాయని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామంలో శుక్రవారం జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం ద్వారా వచ్చిన భూ హక్కు పత్రములను రైతులకు పం పిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం పల్నాడు జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. రైతు లందరికీ ఈ భూ హక్కు పత్రాలను ఆయా గ్రామాల రెవిన్యూ అధికారులు వాలంటీర్లు సంయుక్తంగా కలిసి పని చేస్తూ రైతుల వద్ద ఈ-కేవైసీ తీసుకొని పంపిణీ చేస్తారన్నారు. రైతులు శాశ్వత భూ హక్కు పత్రాలను ఆయా లావాదేవీలకు సంబంధించిన అంశాలలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్వే అనంతరం రైతుల పొలాలకు సరిహద్దు రాళ్లను కూడా ఉచితంగా వేయడం జరుగుతుందని రైతులందరు రీ సర్వేకు సహకరించాలని కోరారు. నరసరావుపేట ఆర్డిఓ ఎం. శేషిరెడ్డి, తహశీల్దార్ ఆర్.వి రమణ నాయక్, ఎంపిపి మూరబోయిన సుబ్బాయమ్మ శ్రీనివాస రావు, సర్పంచ్ మేకల మురళీమోహన్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-పెదకూరపాడు

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని పెదకూరపాడు మండల స్పెషల్ ఆఫీసర్ గుంటుపల్లి ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని పెదకూరపాడు, తాళ్లూరు లో ఇల్లు ప్లాట్లను పరిశీలించారు. లబ్ధిదారులతో ఆమె మాట్లాడారు. ఇళ్ళ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. బిల్లులు కూడా వెంట వెంటనే వస్తున్నాయన్నారు. ఆమె వెంట ఎండిఓ నరసింహారావు ఉన్నారు.

'నియంత పాలనకు చరమగీతం'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్రంలో నియంత పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక పండరీపురంలోని తన నివాసంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ న్యాయస్థానాలు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసినా ఈ ప్రభుత్వానికి సిగ్గు రావడం లేదని విమర్శించారు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటిస్తున్నా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వద్దకు వస్తున్న రైతులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని తమ వివరిస్తున్నారని చెప్పారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని అన్నారు.

నవధాన్యాల సేద్యంతో భూమికి జీవవైవిధ్యం

ప్రజాశక్తి-బెల్లంకొండ

నవధాన్యాల పంటలను సాగు చేయటం వలన భూమికి జీవవైవిధ్యం పెరిగి ప్రధాన పంటకు కావలసిన సూక్ష్మ పోషకాలు అంది భూమాతకు జీవం పోసినట్లే ఉందని జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి అన్నారు. శుక్రవారం బెల్లంకొండ కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ సమిళత అభివృద్ధి పథకం వెలుగు కార్యాలయంలో వ్యవసాయ,అనుబంధ సంస్థల వ్యవసాయ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారి అధ్యక్షత వహించారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి మాట్లాడుతూ నవధాన్య సాగు పద్ధతి గురించి వివరించారు. అమలకుమారి మాట్లాడుతూ బెల్లంకొండ మండలంలోని 11 రైతు భరోసా కేంద్రంలో 13 కేజీల నవధాన్యాల కిటులు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. అనంతరం నాగిరెడ్డిపాలెం, బెల్లంకొండలలోని రైతులకు నవధాన్యాల కిట్లను జిల్లా వ్యవ సాయ శాఖాధికారి చేతుల మీదగా పంపిణీ చేశారు. నాగిరెడ్డిపాలెంలోని రైతు కె.జ్యోతి 31 రకాల విత్తనాలతో చల్లిన నవధాన్యాల పంట పొలాన్ని అధికారులు పరిశీలించారు. నాగిరెడ్డిపాలెం రైతు భరోసా కేంద్రంలో ఏడీఏ హనుమంతరావు, నంది రాజుపాలెం సొసైటీ ప్రెసిడెంట్ కె. భద్రయ్య చేతుల మీదగా ప్రకృతి వ్యవసాయంలో నవధాన్యాల సాగు కరపత్రాలను, వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి కిష్టయ్య, బెల్లంకొండ వెలుగు కార్యాలయం సిసి మల్లేశ్వరి, క్రోసూరు డివిజన్ ఎంటి సైదయ్య, పాల్గొన్నారు.

టిడిపిలోకి చేరికలు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల మండలం చింతల తండా గ్రామంలో వైసీపీ పార్టీకి చెందిన 10 కుటుంబాలు శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు.మాచర్ల టీడీపీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి వైసిపి కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. టీడీపీ లో ప్రతి కార్యకర్త కు గుర్తింపు ఉంటుందని చెప్పారు. అనంతరం గత నెలలో యాక్సిడెంట్ లో కాలు విరిగిన రమావత్ హనుమా నాయక్‌ను ఆయన పరామర్శించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-విజయపురిసౌత్

చిన్ననాటి స్నేహితులను కలుసుకోవాలని తపన వారిలో ఉత్సాహాన్ని నింపింది. వివిధ ప్రాంతాల్లో స్థిర పడిన స్నేహి తుల చిరునామాలు సేకరించారు. వివరాల్లోకి వెళితే విజయపురిసౌత్ లోని ఆర్సిఎం పాఠశాలలో 1993- 94 సంవత్సరం లో 10 వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం ఒకే వేదికపై కలుసుకోవడంతో అందరిలో ఉద్వేగం ఉప్పొంగింది. పరస్పర పలకరింపులు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఫోన్ నెంబర్లు చిరునామాలు సేకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పాఠశాలలో కలియ తిరుగుతూ ఒకరినొకరు ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. గతంలో సంఘటనలను చెప్పుకుంటూ కన్నీరు పెట్టుకున్నారు.ఆనాటి గురువులను గుర్తు చేసుకున్నారు.

స్థానిక పాఠశాలలో ఆటా పాట లతో ఉత్సాహంగా గడిపిన క్షణాలను గుర్తు చేసుకుని ఆనం దంగా గడిపారు.ఈ సందర్భంగా అప్పటి గురువులైన నక్షత్రం టీచర్, సత్యనారాయణ, సుబ్బా రావు, అంతోనమ్మ లకు ఘనంగా సన్మానం చేసి నమస్కరించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం సుజిత, బాలకొండయ్య, కోట్ల కృష్ణారావు, శ్రీనివాసరావు ,కోటేశ్వరరావు, కరుణకుమారి, రాజమణి ,కోటేశ్వరి, రామారావు, నరసయ్య ,శ్రీనివాసరావు ,ఫణి కుమార్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7

గుంటూరు జిల్లా

శనివారం 13 మే 2023

రాజధానిలో నేడు శ్రావణ్‌కుమార్ పాదయాత్ర

ప్రజాశక్తి - తుళ్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ఆర్ 5 జోన్ పేరుతో సెంటు స్థలం పంపిణీకి వ్యతిరేకంగా జై భీమ్ పార్టీ వ్యవస్థాపకులు, న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ శనివారం రాజధాని అమరావతిలో పాదయాత్ర జరుపనున్నారు. తుళ్లూరు రైతు దీక్షా శిబిరం దగ్గర నుంచి ఉదయం 8 గంటలకు పాదయాత్ర ప్రారంభమై శాఖమూరు లోని బిఆర్ అంబేద్కర్ స్మృతివనం వరకు నిర్వహిస్తామని రాజధాని అమరావతి సమన్వయ కమిటీ, ఐక్య కార్యాచరణ సమితి (జెఎసి) నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వేమారెడ్డిని కలిసిన ముస్లిమ్ నేతలు

ప్రజాశక్తి-తాడేపల్లి : ఎంటిఎంసి వైసిపి అధ్యక్షులుగా నియమితులైన దొంతిరెడ్డి వేమారెడ్డిని శుక్రవారం పలువురు ముస్లిం నేతలు కలిసి అభినందనలు తెలిపారు. వేమారెడ్డికి పదవి రావడం పట్ల ముస్లిం మత పెద్దలు శుభాకాంక్షలు తెలిపారు. మంగళగిరి, తాడేపల్లిని అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. వేమారెడ్డికి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి పాటుపడతానని హామీనిచ్చారు. మైనార్టీలతో తనకు ఎంతో అనుబంధం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

జీవన శైలిలో మార్పుతోనే పర్యావరణ పరిరక్షణ

అటవీ శాఖ జిల్లా అధికారి మహబూబ్ బాషా

పర్యావరణ హిత జీవన శైలిపై ప్రతిజ్ఞ

ప్రజాశక్తి-మంగళగిరి

జీవన విధానంలో మార్పులతో పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునని అటవీ శాఖ జిల్లా అధికారి మహబూబ్ బాషా అన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పర్యావరణహిత జీవన శైలి పై శుక్రవారం నగరంలోని ఎయిమ్స్ వైద్యశాల వెంబడి గల ఎకో పార్క్‌లో వాకర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహబూబ్ భాషా మాట్లాడుతూ, పర్యావరణం ప్రమాదంలో పడే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రధాన కారణం మన అలవాట్లేనని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్య కర జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని, మట్టి కుండలను వినియోగించాలని, సీజనల్‌గా లభించే పండ్లను తినాలని సూచించారు. ఎల్ఈడి బల్బులను వాడటం ద్వారా విద్యుత్‌ను ఆదాచేసిన వారవుతారని అన్నారు. వ్యర్థాలను, ఈ-వ్యర్థాలను తగ్గించాలని అన్నారు. తాగు నీటిని వృధా

చేయకూడదని, క్యారీ బ్యాగులకు బదులుగా క్లాత్ బ్యాగులను వాడాలని సూచించారు. ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల వాడకాన్ని నిలిపి వేసి ఇంటిలోని వాటర్ బాటిల్‌లో తాగు నీటిని తీసుకొని వెళ్లాలని తెలిపారు. దీని వల్ల పర్యావరణ పరిరక్షణ తో పాటు ఆరోగ్యానికి కూడా భద్రత కల్పించుకున్న వారవుతారని తెలిపారు. రోటరీ క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థల సహకారంతో పర్యావరణ పరిరక్షణకై పలు కార్యక్రమాలు చేపడతామని వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములై కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకై ప్రతిజ్ఞ చేయించారు.

కళాకారుడు శ్రీనివాసరావుకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, సినీ మాటల రచయిత బుర్రా సాయి మాధవ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శకపురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్లో శుక్రువారం ఎన్టీఆర్ నటించిన దేశోద్ధారకులు చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. శతాబ్ది ఉత్సవాల్లో రోజుకొక కళాకారులను సత్కరించే కార్యక్రమంలో ప్రముఖ పౌరాణిక నాటక కళాకారుడు దేశబోయిన శ్రీనివాసరావు ను మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, సోమవరపు నాగేశ్వరరావు పెమ్మసాని పోతురాజు అయినాల మల్లేశ్వరరావు దేవరపల్లి భవాని

తదితరులు ఎన్టీఆర్ జ్ఞాపికను అందించి సత్కరించారు. థియేటర్ కమిటీ సభ్యులు ఈదర శ్రీనివాసరావు, ఎస్ సాంబశివరావు, ఎన్టీఆర్ జగన్, ఎం రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, ఎం వెంకట్, ఈదర వెంకట పూర్ణచంద్ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

ఆరుగాలం శ్రమించి పంటచేతికొచ్చే సమయానికి అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం బాసటగా నిలువాలని పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పొన్నూరు మండలం లోని సీతారామపురం గ్రామంలో రైతులను కలసి వర్షాలకు తడసిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. వర్షాలకు తడసిన వరి, మొక్కజొన్న, అపరాలను ప్రభుత్వం కొనుగోలుచేయాలని, గిట్టుబాటు ధరలు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పొన్నూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చలికొండ రవిబాబు, కూరపాటి సతీష్, రైతులు అంబటి రాముడు, కూరపాటి నాగేశ్వరరావు, కాశింశెట్టి శివప్రసాద్, పక్కెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సప్లిమెంటరీలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పది పరీక్షల్లో తప్పిన విద్యార్థులను సప్లిమెంటరీ పరీక్షలకు సన్నద్ధం చేయాల్సిన బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులపైనే ఉందని తెనాలి ఉప విద్యాధికారిణి ఎం నిర్మల అన్నారు. స్థానిక కొత్తపేట తాలూకా ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి ఫలితాలు పై పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా తెనాలి డివిజన్ స్థాయి ఉన్నతపాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. పాఠశాలల వారిగా ఉత్తీర్ణత శాతాన్ని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులను సప్లిమెంటరీలో పాస్ అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అన్నారు. సబ్జెక్టుల వారిగా టీచర్స్ విద్యార్థులకు పాఠశాల వద్దనే ప్రత్యేక తరగతలు నిర్వహించి బోధించాలన్నారు. వంద శాతం ఎన్రోల్మెంట్ పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశానుసారం వేసవి సెలవుల్లో వాట్సాప్ గ్రూప్ల ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులకు అందుబాటులో ఉంటూ, రాబోయే విద్యా సంవత్సరానికి సంసిద్ధం చేయాలన్నారు. సమావేశంలో తెనాలి మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ మేకల లక్ష్మీనారాయణ, దుగ్గిరాల ఎంఈఓ కె శ్రీనివాసరావు, బుర్రిపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత ప్రసాద్, ఈమని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 236 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - తాడికొండ : తాడికొండలోని భగవాన్ శ్రీ సత్యసాయిబాబా కళాశాల లో శుక్రవారం నైపుణ్య అభివృద్ధి సంస్థ, డిఆర్‌డిఎ శాఖల ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్, పరిశీలకులు బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం ఏర్పాటు చేసిన జాబ్ మేళను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్ మేళా లో 15 కంపెనీలు పాల్గొని నిరుద్యోగ యువతకు ఎంపికలు నిర్వహించారు. మొత్తం 725 మంది యువత పాల్గొనగా,236 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మేరి లత తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శివనాగరాజు, ఎంపీడీఓ మహేష్ బాబు, పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - తాడికొండ

నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ శాఖా గ్రంథాలయం, మహిళ గ్రంథాలయాలను శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. ఝాన్సీ లక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేసవి శిక్షణా తరగతులు నిర్వహణ, విద్యార్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు, రికార్డులను పరిశీలించి తగు సలహాలు సూచనలు అందించారు.

కార్పొరేషన్‌లో అంతర్గత బదిలీలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నగరపాలక సంస్థలో సూపరిండెంట్ల అంతర్గత బదిలీలు చేస్తూ కమిషనర్ కీర్తి చేకూరి శుక్రవారంఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ అధికారి ఎస్ ఎన్ ప్రసాద్ ను గ్రామ, వార్డు సచివాలయాల విభాగం రెవెన్యూ సెక్షన్ ఇంఛార్జ సూపరిండెంట్ ఎం . పోలేశ్వరావు ను టౌన్ ప్లానింగ్ సెక్షన్ సూపరిండెంట్ గా, ఉపా సెల్ పిఓ సాంబశివరావును రెవెన్యూ అధికారిగా, రెవెన్యూ అధికారి రవికుమార్‌ను అదే విభాగంలో రెండో సెక్షన్‌లో, గ్రామ, వార్డు సచివాలయాల సూపరిండెంట్ రెహమాన్ ను రెవెన్యూ సెక్షన్‌లో మూడో విభాగంలో, ఇక్కడ ఉన్న సూపరిండెంట్ వెంకట రామయ్య ను డెప్యూటేషన్ పై కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన జగనన్న కు చెబుదాం కార్యక్రమం పురపాలక శాఖ పర్యవేక్షణ అధికారిగా బదిలీ చేశారు.

తెనాలి నుండి ఊటికి ఆర్టీసీ సర్వీసు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కర్నాటక రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశం ఊటికు తెనాలి ఆర్టిసి డిపో నుండి తేది 20వ తేదీ నుండి సూపర్ లగ్జరీ ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఎ రాజశేఖర్ తెలిపారు. శనివారం సాయంత్రం 05:00 గంటలకు తెనాలి నుంచి బయలుదేరు తుందన్నారు. బెంగళూరు, మైసూర్ ప్యాలెస్ మైసూర్ చుట్టు ప్రక్కల పర్యాటక ప్రదేశాలతో పాటు మరుసటి రోజు ఊటీ పరిసరాల్లో ముఖ్యమైన ప్రదేశాలను యాత్రికులకు చూపిస్తామన్నారు. తిరిగి మంగళవారము ఉదయానికి తెనాలికి బస్సు చేరుకుంటుందని తెలిపారు. టిక్కెట్ ధర రూ.3380 ఉంటుందన్నారు. ఒపిఆర్ఎస్ సర్వీస్ నెంబరు 96226తో ఆసక్తిగల ప్రయాణీకులు టికెట్ బుక్ చేసుకొని ఆర్టిసి కల్పిస్తున్న సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

బాలల రక్షణకు ప్రొటెక్షన్ కమిటీ

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి టౌన్ రత్నాల చెరువులో గల మోటివేషన్ సెంటర్‌లో గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఇన్చార్జి సిస్టర్ లత ఆధ్వర్యంలో శుక్రవారం బాలల హక్కుల పరిరక్షణకై స్టైతనింగ్ ఆఫ్ కమ్యూనిటీ బెస్ట్ ప్రొటెక్షన్ యూనిట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనూష మాట్లాడుతూ ఆడపిల్లల పై జరుగుతున్న లైంగిక వేధింపులు, దాడులను బాల్యవివాహాలను, బాల కార్మికుల వ్యవస్థను నిర్మూ నిర్మూలించాలంటే చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ అవసరం అన్నారు. చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ బాధ్యతలను తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులుగా జె నాగమల్లేశ్వరి, కార్యదర్శిగా అంగన్వాడి టీచర్ జి అపర్ణను ఎన్నుకున్నారు. ఈ కమిటీలో మహిళా పోలీస్ దేవి పద్మ

మాట్లాడుతూ రత్నాల చెరువు ఏరియాలో చైల్డ్ లేబర్ ఎక్కువగా ఉన్నారని, వీరు బిక్షాటన చేస్తున్నారన్నారు. వీటిని రూపుమాపాలంటే తల్లిదండ్రుదలకు అవగాహన కల్పించాలని, అమ్మఒడి, అంగన్వాడిల్లో ఇస్తున్న న్యూట్రిషన్ ఫుడ్ గురించి అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కృష్ణ కుమారి, వాలంటీర్ మహేష్, ఆశ వర్క్ చంద్రవాణి, గుడ్ షెఫర్డ్ ప్రతినిధులు డి అనిల్ కుమార్, నేలటూరి నాగమణి, బి విజయలక్ష్మి, ఆర్పి సునీత ,మోటివేషన్ టీచర్ సౌజన్య పాల్గొన్నారు.

చిరు వ్యాపారికి తోపుడు బండి అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : ఏంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన చిరు వ్యాపారి పులివర్తి లక్ష్మయ్యకు శుక్రవారం తెలుగుదేశం నాయకులు తోపుడు బండిని అందజేశారు. అద్దె బండపై చిరు వ్యాపారం చేసుకుం టున్న తనకు తోపుడు బండిని కావాలని అర్జీ రూపంలో తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కు విన్నవించిన వెంటనే తనకు సహాయం చేశారని లబ్ధిదారుడు పులివర్తి లక్ష్మయ్య తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, తెలుగు రైతు నాయకులు శేషం శెట్టి శ్రీనివాసరావు, తెలుగు మహిళా నాయకురాలు దాశెట్టి అరుణ, తెలుగు యువత నాయకులు కోలంటి మాణిక్యాలరావు, కోలంటి అశోక్ పాల్గొన్నారు.

మంగళగిరిలో విబిఎస్ ర్యాలీ

ప్రజాశక్తి-మంగళగిరి : మంగళగిరి నగరంలో పత్మాసు ప్రార్ధనా మందిరం ఆధ్వర్యంలో విబిఎస్ పిల్లలు, యవ్వనస్తుల ర్యాలీ నిర్వహించారు. మందిరంలో ఈనెల 1వ తేదీ నుంచి 12 వరకు జరిగిన విరామ బైబిల్ పాఠశాల శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా మందిరం ఆధ్వర్యంలో విబిఎస్ పిల్లలు, యవనస్తులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని దైవజనులు విక్టర్ తిమోతి ప్రారంభించారు. మందిరం వద్ద నుండి ర్యాలీ ప్రారంభమై మన్నెం వారి వీధి, గౌతమబుద్ధ రోడ్డు, పాత బస్టాండ్ సెంటర్, నిడమర్రు రోడ్డు, బ్యాంక్ కాలనీలలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో 1400 మంది పిల్లలు, యవనస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు శేషుబాబు, కోటేశ్వరరావు, ప్రసాదరావు, జయరావు, శామ్యూల్ విశ్వాసులు సమర్పన కుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మందిరంలో ప్రేమ విందు కార్యక్రమం జరిగింది.

విద్యార్థులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గోవర్ధన గిరిధారి సేవా సమితి మూడవ సంవత్సరం వార్షికోత్సవ సందర్భంగా గుంటూరుకు సమీపంలోని ఏటుకూరు గ్రామంలోని అభినందన ఫౌండేషన్ ఆశ్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు చావలి మాధవరాజ్ యాదవ్, కన్నెగంటి ఇంపేక్స్ అదినేత బాలకృష్ణ శుక్రవారం విద్యార్థులకు నిత్యావసర సరుకులు, మెడికల్ కిట్స్ అందించారు. పేద విద్యార్థులను ఆదుకోవడమే లక్ష్యంగా తమ సంస్థ పనిచేస్తుందని చావలి మాధవరాజ్ యాదవ్ తెలిపారు. విద్యార్థులకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. తెలుగు యువత గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండేపు శేఖర్ బాబు యాదవ్, దంతాల అనిల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

బిఇడి కళాశాలలో ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని ఎ.ఎల్.బియిడీ కళాశాలలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సిఎంఆర్ ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్‌ను డిప్యూటీ మేయర్ షేక్ సజీలా ప్రారంభించారు. వేసవి శెలవుల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇలాంటి ఎగ్జిబీషన్‌లు ఏర్పాటు చేయడం ముదావాహం అన్నారు. ఎగ్జిబీషన్ నిర్వహకులు చీమకుర్తి మహేశ్వరరావు, కోట దేవకీదేవి మాట్లాడుతూ 50మంది కళాకారులతో ఎగ్జిబీషన్‌లో ప్రదర్శనలు ఉంటాయన్నారు. పిల్లలు చూడదగిన కార్యక్రమాలు అనేకం ఉన్నాయన్నారు.

గుత్తికొండ కొండలరావుకు అభినందనలు

ప్రజాశక్తి-మంగళగిరి

ఇటీవల విజయవాడ దూరదర్శన్ కేంద్రం వార్త విభాగ అధిపతి నియమితులైన డాక్టర్ గుత్తికొండ కొండలరావు విజయవాడ దూరదర్శన్ కేంద్రం లోని ఆయన ఛాంబర్‌లో శుక్రవారం మంగళగిరి సాహితి కళావేదిక కన్వీనర్ జి ధనుంజయరావు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జొన్నాదుల రత్నం, మంగళగిరి టైమ్స్ యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు అవ్వారు శ్రీనివాసరావు, మంగళగిరి చైతన్య వివర్స్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సందుపట్ల భూపతి, అల్లక తాతారావు పాల్గొన్నారు.

ఆక్రమణలను నెలలో తొలగిస్తాం..

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు : రాష్ట్ర ప్రత్యేకాధికారి

ప్రజాశక్తి - వినుకొండ

రికార్డులను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి షరీమ్ బేగం

పట్టణంలోని జామియా, పెద్ద మసీదులకు సంబంధించిన సర్వే నంబర్ 492, 493లో 105 ఎకరాలు ఆక్రమణలో ఉందని, ఎన్నో ఏళ్లుగా కొందరు నివాసం ఉంటున్నారని, వారిని ఖాళీ చేయించి మసీదు మాన్యం భూమిని స్వాధీనం చేసుకొని పరిరక్షిస్తామని వక్ఫ్ బోర్డ్ రాష్ట్ర ప్రత్యేకాధికారి షేక్ షరీమ్ బేగం తెలిపారు. వినుకొండ ప్రాంతంలో వక్ఫ్ బోర్డు భూముల ఆక్రమణలను పరిశీలన కోసం ఆమె శుక్రవారం వచ్చారు. తిమ్మాయపాలెం రోడ్డు, ఇరుగుపాలెం రోడ్డులోని మసీదులకు సంబంధించిన మాన్యం భూములను పరిశీలించి ఆక్రమణలను గుర్తించారు. వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వినుకొండ పట్టణంలోని 912/1లో 18 ఎకరాలు, 912/2లో 16 ఎకరాల మసీద్ మన్యం భూములు ఉన్నాయని, వాటిని పరిరక్షిస్తామని చెప్పారు. ఆక్రమణల తొలగింపు అంశంపై ఏప్రిల్ 19వ తేదీన జిల్లా అధికారులతో సమీక్షించామని, నెల రోజుల్లో ఆక్రమణలు తొలగిస్తామని చెప్పారు. ఆక్రమణదారులు ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లోకి వెళ్లాలని కోరారు. పరిశీలనలో కౌన్సిలర్ షకీలా, వైసిపి నాయకుల పిఎస్ ఖాన్ పాల్గొన్నారు.

నిషేధిత జాబితా నుండి వేల ఎకరాలకు విముక్తి

గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్ల ప్రకటన

ప్రజాశక్తి-గుంటూరు, నరసరావుపేట

చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారం కోసం జారీ చేసిన ఉత్తర్వుల వల్ల జిల్లాలో 601.36 ఎకరాలను 22-ఏ నిషేధిత జాబితా నుండి తొలగించి జిల్లాలోని రైతులకు లబ్ది చేకూర్చినట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరు జిల్లా కావలి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చుక్కల భూములకు సంపూర్ణ హక్కును కల్పించే కార్యక్రమం ప్రత్యేక ప్రసారాన్ని కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెసి జి.రాజకుమారి, డీఆర్‌ఓ కె.చంద్రశేఖరరావుతో కలసి వీక్షించారు. కార్యక్రమంలో కలక్టరేట్ పరిపాలన అధికారి పూర్ణ చంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నరసరావుపేటలో పత్రాలను ఇస్తున్న కలెక్టర్, జెసి

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జెసి ఎ.శ్యామ్ ప్రసాద్ వర్చువల్‌గా హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 10,885 సర్వే నంబర్ల ద్వారా నమోదైన 48,147 ఎకరాలకు యజమానులను గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. నిషేధిత 22-ఎ చుక్కల భూములకు శాశ్వత పరిష్కారం 9253 కుటుంబాలకు లబ్ది కలిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అత్యధికంగా పల్నాడు జిల్లాలో నరసరావుపేట రెవెన్యూ డివిజన్ నుంచి 18,799 ఎకరాల చుక్కల భూములకు యాజమాన్య హక్కు పత్రాలు వచ్చాయని తెలిపారు. చుక్కల భూములకు యాజమాన్య హక్కులు కల్పించడం ద్వారా భవిష్యత్తులో రిజిస్ట్రేషన్, క్రయ, విక్రయాలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. వీటిపై ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తమ దృష్టికి వెంటనే తీసుకు రావాలన్నారు. ఈ సందర్భంగా పలువురికి పట్టాలను అందించారు. కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

సిబిఎస్‌ఇ ఫలితాల్లో భాష్యం విజయభేరి

ప్రజాశక్తి-గుంటూరు

సిబిఎస్‌ఇ -2023 ఫలితాల్లో భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు ఆంధ్ర, తెలంగాణలో సంచలన ఫలితాలు నమోదు చేశారని, భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భాష్యం బ్లూమ్స్ విద్యార్థిని ఉమాశంకర్ తారికాశ్రీ 500 మార్కులకుగాను 492 సాధించి భాష్యంకు గర్వకారణంగా నిలిచిందన్నారు. జి.మన్విత 490, కె.భవజ్ఞ 490 మార్కులతో విశేషమైన ప్రతిభ చూపారన్నారు. 475 ఆపైన 34 మంది, 450 ఆపైగా 105 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. విద్యార్థులకు భాష్యం చైర్మన్ భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావు శుభాకాంక్షలు తెలిపారు.

ఎంఎఎం ఫార్మసీ అధ్యాపకురాలికి డాక్టరేట్

ప్రజాశక్తి-నరసరావుపేట

మండలంలోని కేసనపల్లి పరిధిలోని ఎంఎఎం ఫార్మసీ కళాశాలలో అధ్యాపకురాలు కొల్లి తిరుమలదేవి డాక్టరేట్ పట్టాను పొందారు. తమిళనాడు రాష్ట్రం సేలం ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలో వినాయక మిషన్స్ రీసెర్చ్ ఫౌండేషన్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందినట్లు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ మెదరమెట్ల రామశేషగిరిరావు శుక్రవారం తెలిపారు. 'కోలన్ టార్గెటెడ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ యొక్క పాలీమెరిక్ నానోపార్టికల్స్ డిజైన్, క్యారెక్టరైజేషన్ మరియు మూల్యాంకనం' అంశంపై జరిగిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించిందని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రసాద్‌రావు తెలిపారు. తిరుమలదేవికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

కొల్లి తిరుమలదేవి

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

సిబిఎస్‌ఇ ఫలితాల్లో కెఎల్‌పి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పాఠశాల విద్యార్థులు సిబిఎస్‌ఇ 10వ తరగతి, 12వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. 12వ తరగతి ఫలితాల్లో సైన్స్ గ్రూపులో భీమవరపు చైతన్య రామకృష్ణారెడ్డి 467 మార్కులు, మానస 464, ఐశ్వర్య రాజ్యలక్ష్మి 433 మార్కులు సాధించారన్నారు. పదో తరగతి ఫలితాల్లో ఉప్పల రూపశ్రీ 483, చిగురుపాటి హర్షమణికంఠ 480, షేక్ అయేషా సిద్దిక 474 మార్కులు సాధించారన్నారు. ఆయా విద్యార్థులకు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.రధినీ చౌదరి, నాగార్జున ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ కె.బసవపున్నయ్య, ఏవో కె.వెంకట్రావు అభినందించారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ముగిసిన ఎంసెట్ శిక్షణ

ప్రజాశక్తి - మాచర్ల

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత శిక్షణ కార్యక్రమాలు ఎంతో అభినందనీయమైనవని సిఐటియు డివిజన్ నాయకులు బండ్ల మహేష్ అన్నారు. 140మంది విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఎంసెట్ కోచింగ్ ముగింపు సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మహేష్ మాట్లాడారు. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోని మంచి ర్యాంక్‌లు సాధించాలని విద్యార్థులకు సూచించారు. యుటిఎఫ్ నాయకులు జెవికెఎస్ ప్రసాదు మాట్లాడుతూ ఎంసెట్ పరీక్షలు రాసేందుకు సూచనలు వివరించారు. ఎస్‌ఎఫ్‌ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి రాజు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం వసతిదీవెన కింద పూర్తి ఒక సంవత్సరానికి జమ చేయాల్సిన రూ.20 వేలు ఇంకా ఇవ్వలేదన్నారు. మరో 5 విడతల బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. ఎక్కువ మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, వారి బ్బందులను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. పీజీ కోర్సులకు ఫీజు రియంబర్స్‌మెంట్ లేకపోవటం వలన పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నట్లు తెలిపారు. ఈ సమస్యలపై విద్యార్థులు, వారి తల్లితండ్రులు 1902కు ఫోన్ చేసి ఒత్తిడి పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.జ్యోతిష్‌కుమార్, మండల కార్యదర్శి రాఘవేంద్ర, చైతన్య, భార్గవ్‌రెడ్డి, దుర్గారావు, సుజిత్, దావీద్, నరేష్ పాల్గొన్నారు.

జీవో 1 రద్దుపై కాంగ్రెస్ హర్షం

ప్రజాశక్తి-చిలకలూరిపేట : ప్రతిపక్షాల గళం వినిపించకుండా చేసేందుకు, ప్రజాస్వామ్యం గొంతునొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 1ని హైకోర్టు రద్దు చేయడం ప్రజాస్వామ్య విజయమని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.రాధాకృష్ణ అన్నారు. ఈ మేరకు స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జీవో రద్దు కోసం కాంగ్రెస్ పార్టీ న్యాయపోరాటం చేయగా పార్టీ తరుపున వాదనలు వినిపించిన జంద్యాల రవిశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పోటీ పరీక్షల్లో కరెంట్ అఫైర్స్ కీలకం : కెఎస్

ప్రజాశక్తి-గుంటూరు

సివిల్స్, గ్రూప్-1, గ్రూప్-2 వంటి పోటీ పరీక్షల్లో కరెంట్ అఫైర్స్ ప్రతిరోజూ అధ్యయనం చేయటం ఎంతో అవసరమని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. స్టూడెంట్ యూనియన్ ఫర్ నేషన్, కెవిఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఐఎఎస్ ఫౌండేషన్ క్లాసుల్లో శుక్రవారం లక్ష్మణరావు ప్రసంగించారు. కరెంట్ అఫైర్స్‌ను అంతర్జాతీయ, జాతీయ అంశాలుగా విభజించుకోవాలని చెప్పారు. వివిధ దశల్లో జరుగుతున్న సంఘటనలు, అంతర్జాతీయ సంస్థల గురించి అధ్యయనం చేయాలని చెప్పారు. క్రీడలు, అవార్డులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, జాతీయ, ఆర్థిక వ్యవస్థ, నియామకాలు, ప్రముఖ వ్యక్తులు మొదలైన అంశాలను గురించి తెలుసుకోవాలని, దీని కోసం నిరంతరం దినపత్రికలను అధ్యయనం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో సాయి, బాలు, అజయ్ పాల్గొన్నారు.